తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# స్వర్ణరథంపై శ్రీమహాలక్ష్మి అభయం





తిరుపతి/తిరుచానూరు,నవంబర్15 ప్రభాతవార్త:

తిరుచానూరులో కన్నులపండువగా జరుగుతున్న పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్స వాల్లో బుధవారం సాయంత్రం శ్రీమహాలక్ష్మి స్వర్ణరథాన్ని అధిరోహించి భక్తులకు అభయమిచ్చారు. స్వర్ణరథంపై కొలువుదీరి ఊరేగిన అమ్మవారిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు అశ్వాలుగా లాగారు. కాగా అమ్మవారి స్వర్ణరథం కోసం టిటిడి ఉద్యోగినులు పద్మావతికి సారేను సమర్పించారు. టిటిడి జెఈఓ సదాభార్గవి, హేమలత, తదితరులు భక్తితో సారే తీసుకువచ్చారు.

## అఖండ దీపం ఏర్పాటు

సదుం,నవంబరు15 ప్రభాతవార్త

కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా సదుం కొత్తపల్లెలో వెలసిన శ్రీవారి పాదక్షేత్రంలో బుధ వారం నుంచి అఖండ దీపం ఏర్పాటు చేశారు.వెంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో దీనిని ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు.కార్తీక మాసం పూర్తయ్యేవరకు ఈ దీపం వెలుగుతుందని భక్తులు దర్శించుకోవచ్చునని చెప్పారు. అదేవిధంగా సదుం లోని పలు శైవాలయాలలో బుధవారం నుంచి కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు ప్రారంభమైనాయు. ముఖ్యంగా ఎర్రాతివారిపల్లె లోని శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంలో అయ్యప్ప స్వాముల సందడి నెలకొంది. భక్తులు మాలలు ధరించేవారు, దర్శనానికి వచ్చేవారితో జోరుగా ఉంది.



# గరుడునిపై విశ్వజనని కటాక్షం







తిరుపతి/తిరుచానూరు,నవంబర్15 ప్రభాతవార్త:

తిరుచానూరు పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి గరుడుని వాహనంగా చేసుకుని విశ్వజనని భక్తులకు కటాక్షమిచ్చారు. 108వైష్ణవ దేశాలలో ఎంతో ప్రాధాన్యత ఉన్న గరుడసేవకు భక్తులు అశేషంగా తరలిరావడం పరిపాటి.వేలాదిమంది రావడంతో టిటిడి అధికారులు ,పోలీసులు ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేయడంతో ప్రశాంతంగా ముగిసింది. గరుడవాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి జెఈఓ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓ గోవిందరాజులు, విఎస్ఓ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,భక్తులు పాల్గొన్నారు.ఉదయం సర్వభూపాల వాహనంపై సర్వాంతర్యామి అలిమేలుమంగ ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు.

# పులికాట్ పూడికతీతకు ప్రభుత్వం సిద్ధం

### 21న సీఎం జగన్‌చే శంకుస్థాపన
### రూ.142 కోట్లతో పులికాట్, బంగాళాఖాతం మధ్య డ్రెడ్జింగ్



ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో పులికాట్ సరస్సు

తడ, నవంబర్ 15 ప్రభాతవార్త

ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో 600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న పులికాట్ సరస్సు పూడికతీతకు రాష్ట్రప్రభుత్వం ముందుకు వచ్చింది. తడ మండలంలోని కనీసం 10వేల మంది మత్స్యకారులకు ఆధారమైన పులికాట్ సరస్సు వేసవి కాలంలో నీళ్ల లేకుండా మత్స్యసంపదను వేటాడుకునేందుకు అవకాశం లేకపోతోందని కొంతకాలంగా సమస్య ఎదురైంది. పులికాట్ జాలర్లు ఈ ప్రాంతంలో నివసించే వేలాదిమంది గిరిజన కుటుంబాలకు జీవనాధారమైన సరస్సులో నీళ్ల ఎప్పుడూ ఉండేలా సముద్రం ముఖద్వారం తెరవాలని కోరుకుంటున్నారు. ఇందుకు సంబంధించి ఇటీవల పలువురు ప్రజాప్రతినిధులకు సైతం విజ్ఞప్తులు చేశారు.ముఖ్యంగా తిరుపతి జిల్లాలో సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని కలిపిన తర్వాత ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై దృష్టి పెట్టారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, తిరుపతి పార్లమెంటు సభ్యుడు ఎం.గురుమూర్తిలు అధికార పార్టీ పెద్దలకు ఈ సమస్యను తెలియజేశారు. దీనితో రాయదొరువు వద్ద ముఖద్వారం తెరిచేందుకు రూ.142 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూళ్లూరుపేటకు వచ్చి ముఖద్వారం పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న జరిగే ఈ కార్యక్రమంలో పులికాట్ సరస్సు పూడిక తీతతో పాటు సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయం వద్దనున్న కాళంగి నది పాత బ్రిడ్జి పునరుద్ధరణ పనులకు సైతం శంకుస్థాపన చేయనున్నట్లు తెలిసింది. ఈ పనులకు రూ.35 కోట్లు మంజూరైనట్లు ఇటీవలే ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రకటించి ఉన్నారు. సరిగ్గా గత ఏడాది నవంబర్ 21న మత్స్యశాఖ అధికారులు తడ ప్రాంతంలో కనీసం ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని సైతం జరపకుండా విస్మరించారు. పులికాట్ సరస్సు తీరంలో వేలాది మంది మత్స్యకారులు, నియోజకవర్గ ఎన్నికల ఫలితాలను శాసించే ఓటర్లు ఉన్నప్పటికీ జాలర్ల అభివృద్ధిపై వైసీపీ ప్రభుత్వం దృష్టి పెట్టలేదని తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారి ప్రధాన సమస్య పులికాట్ పూడిక తీత, డ్రెడ్జింగ్‌తో సముద్రం నుంచి సరస్సులోకి నీళ్ల ప్రవహించే విధంగా నిధులు మంజూరు చేయడంతో జాలర్ల కుటుంబాల్లో సంతోషం కనిపిస్తోంది. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వారు కోరుకుంటున్నారు.

### రైతులు బాగుంటేనే
# రాష్ట్రం బాగుంటుంది
### - మంత్రి రోజా



తిరుమణ్యంలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రోజా

వడమాలపేట, నవంబరు 15 ప్రభాతవార్త:

దేశానికి అన్నం పెట్టే రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని మంత్రి రోజా పేర్కొన్నారు. బుధవారం వడమాలపేట మండలం తిరుమణ్యం సచివాలయ పరిధిలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సేవలు అందుబాటులో ఉంచడం కోసమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి సచివాలయం పరిధిలో రైతు భరోసా కేంద్రాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.ప్రసాదరావు, జిల్లా ఉద్యాన అధికారి బి.దశరథరామిరెడ్డి, ఎంపీడీవో భానుమూర్తి రావు, వ్యవసాయ అధికారి విజయకుమార్, ఏఈపీఆర్ నరసింహులు, రైతు భరోసా కేంద్ర ఇన్‌చార్జి జాహ్నవి, ఎంపీపీ విజయలక్ష్మి, సచివాలయ కన్వీనర్ సురేష్‌కుమార్, నాయకులు సుధీర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, మదన్‌మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలిసభ్యులు కిరణ్, అప్పలాయగుంట సర్పంచ్ శేషాద్రిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# బటన్ నొక్కారు.. భరోసా ఏదీ ..!
### వారమైనా సగం మందికి జమకాని సొమ్ములు

కోట,నవంబర్ 15 ప్రభాతవార్త

రైతులకు పెట్టుబడి సాయంగా అందించే పిఎం కిసాన్, వైఎస్సార్ రైతు భరోసా సొమ్ముల జమలో జాప్యం జరుగుతోంది. ముఖ్యమంత్రి జగన్ ఈ నెల 7న సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో రెండో విడత ఆర్థిక సాయానికి బటన్ నొక్కి రైతుల ఖతాలో జమ చేస్తున్నట్లు ప్రకటిచారు, కానీ వారమైన సంగం మందికి బ్యాంకుల్లో జమ అయిందని మరో సగం మందికి ఇంకా కాలేదని ఆయా గ్రామాల్లోని రైతులు ఆర్‌బికే కేంద్రాలకు వేళ్లి అధికారులను కలుస్తూ తమకు ఇంకా డబ్బులు జమకాలేదని అడుగుతున్నారు.గతంలో ఈ పథకం సొమ్ములు బటన్ నొక్కిన ఒకటి,రెండో రోజులకు ఖాతాల్లో జమ అవుతు ఉండేవి. గతేడాది నుంచి సంక్షేమ పథకాల లబ్ధి తీరు మారిపోయిందని,రైతులు వాపోతున్నారు.బటన్ నొక్కి నెలరోజులు గాని ఆర్థికసాయం అందే పరిస్థితి కనిపించడవలేదని రైతులు ఆరోపిస్తున్నారు.బ్యాంకులకు సెలవులు కావడం వల్లే ఆలస్యమవుతోందని మరో పక్క వ్యవసాయాధికారులు చెబుతున్నారు.గత రెండేళ్లుగా సంక్షేమ పథకాల లబ్దిదారులను కులాల వారీగా విభజించి ఆయా కార్పొరేషన్ల ద్వారా సాయం అందిస్తున్నారు. అయితే కార్పొరేషన్ల వద్ద అంతమేర సొమ్ములుండంలేదు. మరలా అప్పులు చేసి ప్రభుత్వమే వాటికి సర్దుబాటు చేయాల్సి రావడం వాటి నుంచి లబ్దిదారుల ఖాతాలకు జమకావడంతో తీవ్ర జాప్యం జరుగుతోంది.పిఎం కిసాన్‌సాయం బుధవారం రైతుల ఖాతాలల్లో రూ 2వేలు జమయిందని పలువురు రైతులు చెప్పారు.

### వారంలోగా కుప్పం బ్రాంచ్
# కెనాల్ పనులు పూర్తిచేయాలి
### - జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్



కుప్పం/శాంతిపురం, నవంబర్ 15 ప్రభాతవార్త

కుప్పం బ్రాంచ్ కెనాల్ హంద్రీ-నీవా కాలువ పనులు వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ఆదేశించారు. బుధవారం కుప్పం మున్సిపల్ పరిధి పరమసముద్రం, శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద ఎమ్మెల్సీ భరత్, హెచ్ఎస్ఎస్ఎస్ ఎస్ఇ రాజగోపాల్‌తో కలసి హంద్రీ -నీవా కాలువ పనులు జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు సంబంధించి శంకరరాయలపేట, కృష్ణాపురం, ఆదినేపల్లి వద్ద మూడు లిఫ్టులు ఉన్నాయన్నారు. శంకరరాయలపేట, కృష్ణాపురం లిఫ్టుల పనులు పూర్తి అయ్యాయని ఆదినేపల్లి వద్దగల లిఫ్ట్ పనులు వారంలోగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కృష్ణాజలాలను కుప్పంకు తీసుకువచ్చేందుకు కృతనిశ్చయంతో ఉందన్నారు. కార్యక్రమంలో రెస్కో ఛైర్మన్ సెంథిల్‌కుమార్, ఆర్డీఓ శ్రీనివాసులు, డిఇ రమేష్‌బాబు, తహాశీల్దార్ పార్వతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రాలేదని ఆత్మహత్య

తిరుపతి క్రైం, నవంబర్ 15, ప్రభాతవార్త



ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన గిరిబాబు

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన నగరంలో చోటు చేసుకుంది. అలిపిరి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి మధునగర్‌కు చెందిన చంగల్ రాయలు కుమారుడు గిరిబాబు (25) అప్పలయగుంటకు చెందిన రాజేశ్వరిని ప్రేమించి రెండు సంవత్సరాలు క్రితం వివాహనం చేసుకున్నాడు. వీరికి మూడు నెలల పాప ఉంది. గిరిబాబు మద్యానికి బానిసై రోజు మద్యం సేవిస్తుండేవాడు. ఈ విషయం పై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగాయి. సుమారు పది రోజుల క్రితం రాజేశ్వరి పుట్టింటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో బుధవారం తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో రాజేశ్వరికి వీడియో కాల్ చేసి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అలిపిరి పోలీసులు తెలిపారు.

గిరిజనులు అభివృద్ధి చెందాలన్నదే జగన్ ఆశయం
- చిత్తూరు ఎం.పి. రెడ్డెప్ప
4లో
చేపల వేట కోసం చెరువులో దిగి వ్యక్తి మృతి

# వి.కోట సరిహద్దుల్లో చిరుత పులి మృతి
### - సంఘటనా స్థలిని పరిశీలించిన డిఎఫ్ఓ

వి.కోట, నవంబర్ 15 ప్రభాతవార్త



రోడ్డు పక్కన పడి ఉన్న చిరుతపులి మృతదేహం

మండలంలోని నాయకనేరి అటవీ ప్రాంతంకు సరిహద్దుల్లో ఉన్న తమిళ నాడు అటవీ మార్గంలో ఓ చిరుతపులి మృతి చెంది ఉండ దాన్ని స్థానికులు గుర్తించి అటవీ అధికారులకు సమాచారం అందించారు. అటవీ మార్గంలో చున్న ఆంజనేయస్వామి ఆలయం అనంతరం వచ్చే మలుపులో రోడ్డు పక్కన చిరుత మృతదేహం పడి ఉంది. గుర్తు తెలియని వాహనం ఢీకొని చిరుత మృతి చెందిఉంటుందని అటవీ అధికారులు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న చిత్తూరు డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి సంఘటనా స్థలికి చేరుకున్నారు. తమిళనాడులో మృతి చెందిన చిరుత మృతదేహంను ఆంధ్రప్రాంతంలో తెచ్చిపడేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పలమనేరు అటవీ అధికారులు చిరుత మృతదేహాన్ని పంచనామాకు తరలించారు.

# పాజిటివ్ ధృక్పథంతో ముందడుగు
### జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

చిత్తూరు, నవంబర్ 15 ప్రభాతవార్త: ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పాజిటివ్ ధృక్పథంతో ముందడుగు వేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఏ ఉద్దేశంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమంను క్షేత్ర స్థాయిలో నిర్వహించాలని తలపెట్టిందో ఆ ఉద్దేశం నెరవేర్చేలా ప్రజల సమస్యలను అధికారులు పరిష్కరించాలని పిలుపునిచ్చారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను సత్వరం పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలన్నారు. చిన్న కారణాలతో సమస్యలను



పరిష్కరించకుండా తిరస్కరించరాదని, వాటిని పరిష్కరించడానికి వీలైన మార్గాలను అర్జీదారులకు తెలియజేయాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, ప్రజారోగ్యం తదితర విభాగాల అధికారులు విధిగా తమ పరిధిలోని వినతులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. పరిష్కరించని వాటికి సంబంధించి సరైన కారణాలను అర్జీదారులకు వివరించాలన్నారు. కమీషనర్ డాక్టర్ జె.అరుణ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన మార్గదర్శకాల మేరకు ప్రజల నుండి సమస్యలపై వచ్చే వినతులను క్షేత్ర స్థాయిలో విచారించి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ, మెప్మా పిడి రాధమ్మ, హౌసింగ్ పిడి పద్మనాభం, అర్డీఓ చెన్నయ్య, డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రభావతిదేవి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, జిల్లా ఉద్యానశాఖ అదికారి మధుసూధన్‌రెడ్డి, జిల్లా పశుసంవర్ధకశాఖ అది కారి డాక్టర్ ప్రభాకర్, జిల్లా సహకార అధికారి బ్రహ్మానందరెడ్డి, జిల్లా సాంఘీక సంక్షేమశాఖ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి, తహసిల్దారు మురళీమోహన్,జిల్లాస్థాయిఅధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వైకాపా సీనియర్ నేత మృతి

రామకుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని పాముబోయనపల్లికి చెందిన వైకాపా సీనియర్ నేత చెంగలరాయరెడ్డి మృతి చెందారు. మండలంలో పార్టీ అభివృద్ధికి ఈయన కృషి చేశారు. ఈయన మృతి పట్ల జడ్పీచైర్మన్ శ్రీనివాసులు, ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి మృతదేహంకు నివాళులు అర్పించారు.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

కుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త



జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు గ్రంథాలయంను సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులకు నచ్చిన కవి అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి సత్యవాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫోటో రైటప్ :

## 30 ఏళ్లు జగన్‌మోహన్ రెడ్డి సీఎంగా ఉండాలి

ఎమ్మెల్యే వర ప్రసాదరావు

చిల్లకూరు, నవంబర్ 15, ప్రభాతవార్త

మరో 30 ఏళ్ల ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఉండాలని శాసన సభ్యులు డాక్టర్ వెలగపల్లి వర ప్రసాద్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తూరుపకనుపూరులో గ్రామంలో ప్రభుత్వ పథకాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. మానమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం కూడా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ అమలు కాని పథకాలను మన రాష్ట్రంలో అమలు అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గూడరు ఎఎంసీ చైర్మెన్ ఓడూరు యానమ్మ, మండల కన్వీనర్ యద్దల మధుసూదన్ రెడ్డి, వైస్ ఎంపిపి చెంగయ్య, జెడ్పిటిసి శ్రీనయ్య, దూవ్వూరు కిరణ్‌కుమార్ రెడ్డి, శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిఎం కిసాన్ పథకం రైతులకు వరం

కెవికె అధిపతి డాక్టర్ బిజి రాజు



**వెంకటగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త** కంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సిఎం కిసాన్ పథకం రైతులకు వరం అని కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ బిజి రాజు తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం నందు పిఎం కిసాన్ సమ్మాన్ నిధిలో భాగంగా రైతుల కొరకు ప్రధాన మంత్రి చేతుల మీదుగా 15వ విడతగా ప్రతి రైతు ఖాతాలో 2000 వితరణ కార్యక్రమాన్ని వీక్షింప చేసారు. ఈ కార్యక్రమంలో డా. బి. గోవిందరాజులు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్, రైతులు వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించుకుని ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను విశ్లేషించాలని వివరించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన వెంకటగిరి బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ సభ్యులు ఎస్ఎస్ఆర్ నాయుడు, పార్టీ నాయకులు మురళి కృష్ణయ్య, కెవికె శాస్త్రవేత్తలు డా. బి. విజయశ్రీ, డా. పి. నాగార్జున రెడ్డి, డా. డి. తిరుపాల్, ఐ. రాజీవన, శ్రీనివాస సేవ ట్రస్ట్ సిబ్బంది సతీష్, కేశవ, అలేఖ్య, రైతులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- వైసీపీ యువ నాయకులు శ్రీధర్‌రెడ్డి



ఓజిలి, నవంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైసీపీ యువ నాయకులు శ్రీధర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు రావాలో చెప్పేందుకు సవాలక్ష కారణాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన జనరంజకంగా సాగిందని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని వివరించారు. అలాంటి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చూసేందుకు రాష్ట్ర ప్రజలు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసీపీ అధికారంలోకి రావడం తథ్యమని జోస్యం చెప్పారు. అలాగే సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను గెలిపించాలని కోరారు.

## డిసెంబర్ 15 నుంచి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు

కోట, నవంబర్ 15, ప్రభాతవార్త

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి మస్తానయ్య చెప్పారు. బుధవారం స్థానిక ఎంఆర్‌సి భవనంలో మండల స్థాయిలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రీడాంశాల్లో క్రీడకారుల ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. సచివాలయ స్థాయినుంచి జిల్లాస్థాయి వరకు ఈపోటీలు జరుగుతుయన్నారు. క్రీడల నిర్వహణపై వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో మారెళ్ల భవాని, ప్రధానోపాధ్యాయలు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ కండ్రిగ జడ్పీ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

పాలసముద్రం, నవంబర్ 15 ప్రభాతవార్త:



పాలసముద్రం మండలం కృష్ణజిమ్మాపురం ఎస్ఆర్ కండ్రిగ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.మనీషా శ్రీ సత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటి తృతీయ స్థానం కైవసం చేసుకొంది. వ్యాసరచన పోటీలో ప్రతిభ చాటి జిల్లా స్థాయిలో తృతీయ స్థానం కైవసం చేసుకొన్న విద్యార్థిని ఎస్.మనీషాకు బుధవారం ఎంఇఓ రాజేంద్రప్రసాద్, హెడ్మాస్టర్ మనోహర్‌నాయుడు మెమెంటో, సర్టిఫికేట్లను అందజేశారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాల శిలఫలకాలు ఆవిష్కరణ

పాలసముద్రం, నవంబర్ 15 ప్రభాతవార్త:

వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల శిలాఫలకాలను పాలసముద్రం మండలం కృష్ణజిమ్మాపురం గ్రామ సచివాలయంలో బుధవారం ఎంపిపి శ్యామల శివప్రకాష్‌రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్యామల శివప్రకాష్‌రాజు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రభుత్వ పథకాలు పొందిన లబ్దిదారుల వివరాలను డిస్ప్లే ద్వారా వివరించాలన్నారు. గ్రామంలో ప్రతి కుటుంబం ప్రభుత్వ లబ్ది పొందడం అభినందనీయమన్నారు. ఎంపిడిఓ విద్యావతి, నోడల్ ఆఫీసర్ రమేష్, జడ్పీటీసీ అన్బుగలన్, మండల వైకాపా అధ్యక్షుడు తులసీయాదవ్, సర్పంచ్ భానుప్రియ, పంచాయతీ కార్యదర్శి జయశంకర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## అడగకుండానే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం జగన్

పాలసముద్రం, నవంబర్ 15 ప్రభాతవార్త:



అన్ని సామాజిక వర్గాలకు అడగకుండానే సంక్షేమ పథకాలు అందిస్తున్న దేశంలో ఏకైక సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి శివప్రకాష్‌రాజు అన్నారు. కృష్ణజిమ్మాపురం సచివాలయ ఆవరణలో బుధవారం ఎపిలో జగనే ఎందుకు కావాలి! అనే కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చేతి వృత్తుల వారికి సంక్షేమ పథకాలు అందించి వారిని ఆర్థికంగా సిఎం వైఎస్ జగన్ చేయూత అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల్లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు తులసీయాదవ్, జడ్పీటీసీ అన్బుగలన్, ఎంపిటీసీ గోవిందరాజులు, నాయకులు సుబ్రమణ్యంరెడ్డి, పోలయ్య, సుబ్రమణ్యం, వరదరాజులు, గృహసారధులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

బంగారుపాళ్యం, నవంబర్ 15 ప్రభాతవార్త:

స్థానిక గ్రంథాలయ శాఖ ఆవరణలో బుధవారం పుస్తక ప్రదర్శన చేపట్టారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమంను నిర్వహించారు. బంగారుపాళ్యం ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ధనంజయరాజు పాల్గొని గ్రంథాలయాల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. నిత్యం చదవడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు, లైబ్రరీయన్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చంద్రబాబు తరపున ఆర్థికసాయం

కుప్పం నవంబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని పెద్దబొగ్గుపల్లికి చెందిన మునిరాజు కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి తెదేపా అధినేత చంద్రబాబునాయుడు తరపున పదివేల రూపాయల ఆర్థికసాయంను తెదేపా నేతలు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ కార్యదర్శి చెక్కునత్తం మణి, మాజీ సర్పంచ్ దేవేంద్ర, తిమ్మప్ప, బీరప్ప, వెంకటాచలం, మాదేష్, రవి, వెంకటేష్, గణపతి, మహేష్ పాల్గొన్నారు.

## ఇళ్లవద్దకే రేషన్‌బియ్యం అంతేనా..?

కుప్పంరూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త

ప్రజల ఇళ్ల వద్దకే రేషన్‌బియ్యం పంపిణీ అగమ్యగోచరంగా మారింది. పలుచోట్ల ఎండియు వాహనాలు రాకపోవడంతో పాటు ఎప్పుడు ఎక్కడ రేషన్‌బియ్యం వేస్తారనే కనీస సమాచారం ప్రజలకు తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలువురు ఎండియు ఆపరేటర్లు రాజీనామా చేయగా నామమా త్రంగా మిగతా ఆపరేటర్లు బియ్యంను సరఫరా చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కుప్పం మున్సిపల్ పరిధి తంబిగానిపల్లిలో బుధవారం ఎండియు వాహనం రాకపోగా చౌక దుకాణం వద్ద ఇలా మహిళలు రేషన్‌బియ్యం కోసం పడిగాపులు కాస్తూ కన్పించారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఆరోగ్య కేంద్రంలో కుక్కల బెడద-ఆందోళనలో రోగులు

చౌడేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త



స్థానిక ఆరోగ్య కేంద్రంలో కుక్కల బెడద అధికంగా వుంది. దీంతో రోగులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం రోగులతో రద్దీగా వుండే ఆరోగ్య కేంద్రంలో శునకాల సంచారం ఎక్కువగా వుంది. 24గంటలూ ఆసుపత్రి కావడంతో రాత్రిళ్ళు రోగులు ఆసుపత్రికి రావాలంటే భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టపగలే కుక్కలు ఆరోగ్య కేంద్రంలో రోగులపై దాడికి యత్నిస్తున్నాయి. వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఆసుపత్రిలోకి రావడానికి భయపడుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఆసుపత్రిలో శునకాల బెడద నుంచి రోగులను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## గిరిజన అటవీ జాతుల స్వాతంత్ర్యమోధుడు

బిర్సా ముండా జయంతి వేడుకలు

చిత్తూరురూరల్, నవంబరు 15 ప్రభాతవార్త:



గుడిపాల మండలం అనుపు ఎన్‌టి కాలనీలో భారతీయ గిరిజన అటవీ జాతుల స్వాతంత్ర్య యోధుడు బిర్సా ముండా జయంతి వేడుకలను గుడిపాల మండల బిజెపి అధ్యక్షులు సోమనాథ్ గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు తెలిపారు. నరేంద్ర మోడి నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ గిరిజన అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూనే వుందని, గిరిజనాభివృద్ధికి కట్టుబడి వుందన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, జిల్లా నాయకులు పాండియన్, రెడ్డిమస్తాన్, మండల నాయకులు శేఖర్, సుందరేష్, దీప్‌కుమార్, నాగయ్య, శివాని, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## రబీసీజన్‌కు రైతులు ఇప్పటి నుంచి సిద్ధంకావాలి

రొంపిచెర్ల, నవంబరు15ప్రభాతవార్త



వచ్చే రబీ సీజన్‌కు రైతులు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని జిల్లా వనరుల కేంద్రం(డీఆర్‌సీ) ఏడీఏ నాగపద్మిని అన్నారు. బుధవారం రొంపిచెర్ల-2 రైతు భరోసా కేంద్రంలో రైతులకు రబీసీజన్‌లో వేయవలసిన వేరుసెనగ, వరి, కంది పంట, ఆరుతడి పంటల సాగులో పాటించవలసిన మెలకువల గురించి రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వేరుసెనగలో విత్తనశుద్ధి, సమగ్ర ఎరువుల యాజమాన్యము, విత్తన మోతాదు, కలుపు మందుల వాడకం, పూత దశలో జిప్సం వాడకం, వేపనూనె పిచికారి వలన కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు. జాతీయ నూనె గింజల పథకం, డాక్టర్ వైఎస్సార్ పొలంబడి పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుధారాణి, వెంకటరమణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతో అన్నిరంగాల అభివృద్ధి సాధ్యం : ఎంపీపీ

వెదురుకుప్పం, నవంబర్ 15 ప్రభాతవార్త :



రాష్ట్రం అన్నిరంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించడం జగనన్నకే సాధ్యమవుతుందని ఎంపీపీ బండి నాగరాణి పేర్కొన్నారు. మండలంలోని జక్కదొన సచివాలయం పరిధిలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను మండల ఆ పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చినహామీల మేరకు ప్రతి మాటను నిలబెట్టుకున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. అనంతరం సర్వే కోసం అవసరమైన కిట్లను వాలంటీర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్ రెడ్డి, నియాజకవర్గం బూత్ కమిటీ కన్వీనర్ నారాయణ రెడ్డి, నాయకులు మరకాలకుప్పం రామయ్య, లోకనాథ రెడ్డి, వెంకటేష్, పెద్దబ్బ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ప్రజల వద్దకు జగన్ పాలన

- ఎమ్మెల్యే వరప్రసాదరావు

కోట, నవంబర్ 15 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ప్రజల వద్దకు పాలనగా కొనసాగుతోందని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గూడలి సచివాలయం-2 చంద్రశేఖరపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటి వరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చక్కని పాలన అందిస్తున్నారని చెప్పారు. సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను ఏర్పాటు చేసి వారి వద్ద నుంచి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని చెప్పారు. గూడూరు ఎమ్మెల్యే వైసీపీ నుంచి గతంలో వీడి తమ కార్యకర్తలపై 300కు పైగా కేసులు పెట్టారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యే అయ్యాక ఏ కార్యకర్తపై కూడా కక్ష సాధింపుచర్యలకు పాల్పడలేదన్నారు. అనంతరం పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, ఎంపిడిఓ భవాని, షనీల్‌రెడ్డి, పంచాయతీ ఉప సర్పంచ్ పల్లెముల్లు విజయసారధిరెడ్డి, ఎంఇఓ మస్తానయ్య, ఇఓపిఆర్‌డి నయీమ్, కార్యదర్శి కిరణ్‌కుమార్, వైసీపీ నాయకులు మునెయ్య, శ్రీనివాసులురెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వరప్రసాద రావు

గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త



రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి గూడూరు పట్టణ ప్రజల కల సాకారం చేసేందుకు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద రావు కంకణం కట్టుకున్నారు. గత 12 సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే వరప్రసాద రావు మంత్రులు, ముఖ్యమంత్రిల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లి ఎట్టకేలకు నిర్మాణ పనులు చేపట్టేందుకు 25 కోట్ల రూపాయిలు అదనపు నిధులను మంజూరు చేయించి సిద్ధం చేయించారు. ఈ క్రమంలో ప్రారంభమైన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద రావు ఆదేశించారు. బుధవారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను, రాణిపేటలోని నాయుడు కాల్వ పై చేస్తున్న కల్వర్టు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. డిసెంబర్ నెలాఖరు కల్లా పూరి చేసి పట్టణ ప్రజలకు కానుకగా అందిస్తామన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని తిరిగి మళ్ళీ ఆదరించి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే వెంట ఆర్అండ్‌బి అధికారులు, గూడూరు పిఏసిఎస్ డైరెక్టర్ మనుబోలు కృష్ణయ్య, వైసిపి నాయకులు ముప్పాళ్ల చంద్రమోహన్ రెడ్డి, అజీజ్ భాయ్, అల్తాఫ్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## 20న జాబ్ మేళా

గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త

ఈ నెల 20న ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రెనింగ్ అధికారులు నిర్వహిస్తున్నటువంటి 19 కంపెనీలతో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు పేర్కొన్నారు. గూడూరు లోని ఎమ్మెల్యే నివాసంలో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని మంచి ఉన్నత స్థాయి అయినటువంటి ఉద్యోగాలలో స్థిరపడాలని కోరుకుంటున్నామన్నారు. నిరుద్యోగయువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ముమ్మారెడ్డి దంపతులకు నేదురుమల్లి రాజ్యలక్ష్మి పరామర్శ

**ఓజిలి, నవంబర్ 15 ప్రభాతవార్త** ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ముమ్మారెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముమ్మారెడ్డి ఇందిరమ్మ దంపతులను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీమంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి బుధవారం పరామర్శించారు. ఇటీవల ప్రభాకర్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సపొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో ఆయనను పరామర్శించారు. ఆమె వెంట నాయకులు ముమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ముమ్మడి సుబ్బారావు యాదవ్, కొండూరు దామోదరరాజు, ఎంపిటిసి సభ్యులు గుంటమడుగు రఘురామరాజు, సొసైటీ డైరెక్టర్ బట్టా సుధాకర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



## వృద్ధాశ్రమంలో దుస్తులు పంపిణీ

**గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త** వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వారికి సేవా కార్యక్రమాలు నిర్వహించడం బాధ్యతగా భావిస్తున్నామని ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు స్నేహలత రెడ్డి తెలిపారు. గూడూరు పట్టణానికి చెందిన భవాని స్టోర్స్ యజమాని కోటేశ్వర రావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు సహకారంతో ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వృద్ధాశ్రమంలో నిరాశ్రయులకు దుస్తులు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు స్నేహలత రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందుకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పంపిణీ

గూడూరు, నవంబర్ 15, ప్రభాతవార్త



గూడూరు లయన్స్ క్లబ్ ఆఫ్ వైజెపి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్ఎల్ఎన్ తెలియజేసారు. పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్‌లో వారు గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేసారు. గూడూరు పట్టణంలోని స్థానిక ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజెపి ఆధ్వర్యంలో గర్భవతులకు బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారాన్ని ఫాస్ట్ జోన్ చైర్మన్ ఎంజెఎఫ్ మురళి నాయుడు సహకారంతో అందజేసారు. ఈ సేవా కార్యక్రమంలో జోన్ చైర్మన్ గురునాథం, ఆర్వి రావు, సెక్రటరీగోపినాథ్‌రెడ్డి, మనోజ్ కుమార్, డాక్టర్ రాజా, సూపరింటెండెంట్ షరీనా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

- ఎంపీడీఓ రజనీకాంత్

ఓజిలి, నవంబర్ 15 ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఓజిలి ఎంపిడిఓ రజనీకాంత్ తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం బుధవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు ఎంపిడిఓ రజనీకాంత్ అధ్యక్షతన సర్పంచ్ కొణిదల విజయమ్మ, వైసీపీ యువ నాయకులు కాటూరు ఫణీంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొణిదల విజయమ్మ, వైసీపీ యువ నాయకులు కాటూరు ఫణీంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, సచివాలయ సిబ్బంది, అధికారులు, వైసీపీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బికెఆర్‌కు రాష్ట్రస్థాయి ర్యాంకులు

కోట, నవంబర్ 15 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు లభించాయని ప్రిన్సిపాల్ గోపి తెలిపారు. ఆ మేరకు బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు బిఎస్సీ అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షలలో రాష్ట్రస్థాయిలో విత్తన సాంకేతిక పరిజ్ఞానం విభాగం ఆధ్వర్యంలో గిరిశంకర్ వరప్రసాద్ 8వ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ గోపి తెలిపారు. అంతేకాకుండా మీనాక్షికి 32వ ర్యాంకు, మౌనిక 27వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను, ఇంతటి ప్రగతి సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులు, సిబ్బందిని కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అభినందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వాకాటి నరేంద్ర, బొర్రా నిషిత్‌కుమారి, సోని, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి సిఎంగా మరల జగన్ వద్దు

జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు

బాలాయపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి మరల సిఎం కావద్దని జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టినట్లు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు పగడాల వెంకటరమణ ఆధ్వర్యంలో జగన్ సిఎంగా మరలా వద్దు అనే కార్యక్రమాన్ని జనసేన రాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు, జనసైనికులు గురునాథం, చిన్నాలు చేపట్టారు. 2019లోజగన్ పాదయాత్రలో నవరత్నాల పేరుతో ప్రజలను మోసగించి, బూటకపు వాగ్దానాలు చేశారు. ఇసుక, మద్యం, గ్రావెల్, తెల్లరాయి మాఫియా చేస్తున్నారు. మున్సిపాలిటీ, చెత్త పన్నులు పెంచి పేదలను ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలని, జై జనసేన, ఈ రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ సిఎంగా వద్దంటూ నినాదాలు చేశారు.

## మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా మురళి నియామకం

బాలాయపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



బాలాయపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా నీలకంఠం మురళిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులుడాక్టర్ చంద్రప్ప నియామకం పత్రం అందజేసారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అధ్యక్షుడు మురళి తెలిపారు.

## జగనన్నకు చెబుదాం క్యాంపులో వచ్చిన వినతి పత్రాలని త్వరిత గతిన పరిష్కరిస్తాం

ఆర్డీవో కిరణ్ కుమార్

వెంకటగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త

జగనన్నకు చెబుతాము కార్యక్రమంలో సమస్యలపై వచ్చిన వినతి పత్రాలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని ఒక కళ్యాణ మండపంలో జగనన్నకు చెబుతాము కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్నకు అన్ని శాఖల అధికారులను పిలిచామని ఆ శాఖకు సంబంధించిన సమస్యలను ఇక్కడే పరిశీలించి వీలైతే పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జగన్ అన్నకు చెబుతాం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. రెవెన్యూ డిప్యూటీ కలెక్టర్ కోదండరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో జగనన్నకు చెబుతాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమస్యలపై వచ్చిన వినతిపత్రాలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. 15 వార్డులో సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద, రెగ్యులర్ ఎంపిడిఓ నియమించాలని, చేసిన కాంట్రాక్టు పనులు బిల్లులు చెల్లించాలని ఎంపిపి తనుజ రెడ్డి వినతి పత్రం అందజేసారు. పలు సమస్యలపై స్థానికులు వినతి పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి జ్యోతి, డిఎల్‌డిఓ వాణి రెడ్డి, తెలుగు రాధాకృష్ణమూర్తి, నీటపారుదల శాఖ ఈ బాబు రెడ్డి, ఎంపిడిఓ విజయలక్ష్మి, తహశీల్దార్ పద్మావతి, హౌసింగ్ షబ్బీర్ అలీ, ఏడిఏ నాగార్జున సాగర్, పశు సంవర్ధక శాఖ ఏడి స్వామి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వందరోజుల్లో టిడిపి అధికారంలోకి వస్తుంది

మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త



వందరోజుల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తుందని సమస్యలన్నీ పరిష్కరిస్తానని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణం 8వ వార్డు ఏపిటిఎఫ్ కాలనీలో భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. గతంలో తాను చేసిన అభివృద్ధి తప్ప మరల ఎలాంటి పనులు జరగలేదన్నారు. మద్యం షాపుల డబ్బులు మొత్తం సిఎం జగన్మోహన్ రెడ్డి నివాసం అయిన లోటస్ పాండ్‌కు వెళుతున్నట్లు ఆరోపించారు. 2024 సంవత్సరంలో తెలుగుదేశం అధికారంలోకి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వర రావు, తెలుగు యువత ఉపాధ్యక్షులు కెవికె ప్రసాద్ నాయుడు, సత్యనారాయణ, నరసింహులు, చెంగారావు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు సోకకుండా గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

ఎంపిపి గూడూరు భాస్కర్ రెడ్డి

బాలాయపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధులు సోకకుండా గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని ఎంపిపి గూడూరు భాస్కర్ రెడ్డి అధికారులను కోరారు. శ్రీశక్తి కార్యాలయంలో ఎంపిపి గూడూరు భాస్కర రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎంపిడిఓ ప్రమీల రాణి, వైస్ ఎంపిపి వాన పార్వతి, ఎంపిటిసిలు ఎం. సుజాత, పిఆర్ఏఈ చంద్రశేఖర్, సీజనల్ వ్యాధులు సోకకుండా గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని వైద్య సిబ్బందికి సూచించారు. సభ్యులు మండల పరిషత్ సమావేశంలో సూచించిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్తు లైను సమస్యను పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ ఏఈ జహీర్ అహ్మద్ తెలిపారు. వర్షపాతం తక్కువగా ఉన్నందువల్ల చెరువుల క్రింద పంటలు వేసుకోవద్దని రైతులుకు అవగాహన కల్పించాలని సర్పంచ్‌లకు సూచించిన ఇరిగేషన్ ఏఈ సత్తార్ సూచించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.

## ఇరకం దీవిలో మళ్లీ జగనే ఎందుకంటే

తడ, నవంబర్ 15 ప్రభాతవార్త

తడ మండలం ఇరకం దీవిలో బుధవారం వైసీపీ నాయకుల ఆధ్వర్యాన మళ్లీ జగనే ఎందుకంటే అనే కార్యక్రమం నిర్వహించారు. మండల వైసీపీ అధ్యక్షుడు కె.ఆర్ముగం ఆదేశాల మేరకు సర్పంచ్ వల్లంబేడు మీనా తదితరులు ఇల్లిల్లూ తిరిగి ఇరకం దీవి నుంచి తిరువెంకటనగర్ కుప్పంలో కరపత్రాలు పంచిపెట్టారు. ఇప్పటిదాకా ఇరకందీవికి ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. ఎంపిటిసి మణి, వినోద్, గుణశేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



తిరుచానూరు పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో బుధవారం ఉదయం సర్వభూపాల వాహనంపై సర్వాంతర్యామి అలిమేలుమంగ ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు.







## పద్మావతిదేవికి బంగారు పాదాలు

తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి: తిరుచానూరు పద్మావతి అమ్మవారికి బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు అలంకరించేందుకు బుధవారం ఉదయం తిరుమలనుండి ఊరేగింపుగా బంగారుపాదాలు తీసుకెళ్ళారు. శ్రీవారు తనకు గుర్తుగా గరుడసేవకు పాదాలను దేవేరికి పంపుతారు.ఈ కార్యక్రమంలో టిటిడి జెఈఓ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈఓ గోవిందరాజన్, విఎస్ఓ బాలిరెడ్డి, ఆలయ అర్చకుడు బాబుస్వామి, భక్తులు పాల్గొన్నారు.



## గోసంరక్షణ ట్రస్ట్‌కు మూడు లక్షలు విరాళం





కాణిపాకం, నవంబర్ 15 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శ్రీసిద్ధి వినాయక గోసంరక్షణ ట్రస్ట్‌కు ఇద్దరు భక్తులు బుధవారం మూడు లక్షల రూపాయలను విరాళంగా అందించారు. ఈమేరకు చిత్తూరుకు చెందిన సర్వసిద్ధి వినాయక గ్రానైట్స్ అధినేత సాయి కృష్ణారెడ్డి అనే భక్తుడు 2,16,000 రూపాయలను విరాళంగా అందజేశారు. అలాగే హైదరాబాద్ మాదాపూర్‌కు చెందిన సింధూజ, శ్రీకాంత్ అనే భక్తులు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమొత్తాన్ని దాతలు కుటుంబసభ్యులతో కలసి టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్‌కు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిసీ కార్పొరేషన్ ఇడిగా శ్రీదేవి బాధ్యతలు స్వీకరణ



చిత్తూరు, నవంబర్ 15 ప్రభాతవార్త: బిసీ కార్పొరేషన్ ఇడిగా శ్రీదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిడినెల్లూరు ఎంపిడిఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీదేవి ఇటీవల డిఎల్‌డి ఓగా పదోన్నతి పొందారు. ఆపై ఆమె బిసీ కార్పొరేషన్ ఇడిగా నియమితులయ్యారు. బిసీ కార్పొరేషన్ ఇడిగా నియమితులైన శ్రీదేవి బుధవారం మర్యాదపూర్వకంగా కలెక్టర్ సగిలి షన్మోహన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఖో-ఖో జట్టుకు టేకుమంద విద్యార్థులు



బంగారుపాళ్యం, నవంబర్ 15 ప్రభాతవార్త: జిల్లా ఖో-ఖో జట్టుకు టేకుమంద జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెడ్మాస్టర్ అబ్దుల్ సుభాన్ తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న లిఖిత, యస్మితలు అండర్-17 జిల్లా ఖో-ఖో జట్టుకు ఎంపికయ్యారు. ఈ నెల 16వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా రాజమండ్రిలో జరిగే 67వ రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు జిల్లా తరపున వీరు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమరనాధగౌడు, సర్పంచ్ రత్నయ్య తదితరులు అభినందించారు.

## చెరువులో చేపల వేట కోసం దిగి వ్యక్తి మృతి !

నారాయణవనం, నవంబర్ 15 ప్రభాతవార్త : మండలంలోని తిరువట్యం ప్రాజెక్టులో ఓ వ్యక్తి చేపలను పట్టేందుకు దిగి మృతి చెందిన సంఘటన బుధవారం ఆలస్యంగా తెలిసింది. తిరువట్యం ఎస్టీ కాలనీకి చెందిన టి సిదులయ్య(55) శుక్రవారం సాయంత్రం తిరువట్యం ప్రాజెక్టులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. చేపలను పట్టే క్రమంలో సెల్‌ఫోన్ పడిపోవడంతో వెంటనే దాన్ని తీయడానికి దూకేయడంతో ఊపిరాడక మృతి చెందినట్టు మృతుడు తల్లి కుల్లమ్మ తెలిపింది. మృతి చెందిన సిద్దులయ్య భార్య, కుమారుడు, కుమార్తె వున్నప్పటికి వీరు సిద్దులయ్యను తిరువట్యంలో వదిలేసి తమిళనాడులో వున్నారు. దీంతో సిద్దులయ్య తన తల్లికి తోడుకు వుంటూ చేపలను పడుతూ అందులో నుంచి ఆదాయంతో కుటుంబ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం ఉదయం మృతదేహం గేటువాలు వద్ద కనిపించడంతో మృతి చెందిన వ్యక్తి తన కుమారుడు సిద్దులయ్యగా కుల్లమ్మ గుర్తు పట్టింది.

## వైభవంగా స్కంధ షష్టి ఉత్సవాలు



నగరి, నవంబరు 15 ప్రభాతవార్త: పట్టణ పరిధి కరకంఠేశ్వరస్వామి ఆలయంలో స్కంధ షష్టి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్ల భాగంగా బుధవారం వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వాములను ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి పుష్పాలంకరణ ఆలయ ప్రదక్షిణ చేశారు.అనంతరం భక్తుల దర్శనార్థం ఆలయ మండపం వద్ద ఉంచారు. ఆలయ ప్రదక్షిణలోను, అభిషేక పూజల్లోను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హారతి పూజలు, ఊంజల్‌సేవ నిర్వహించిన అనంతరం ఉత్సవ కమిటీసభ్యులు ఉభయదారులకు ఆలయ మర్యాదలు చేశారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. బ్రాహ్మణ సంఘం బిళ్వార్చన నిర్వహించారు. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త సుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు.

## బంగారు కుసుమానికి-స్వర్ణాభివందనం



రేణిగుంట, నవంబరు 15 ప్రభాతవార్త: రేణిగుంట బాలికల ప్లస్ టు హైస్కూలు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎం.సంజన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్(కుస్తీ) పోటీల్లో బంగారు పతకం సాధించి అందరి మన్ననలు పొందుతుంది. ఎన్‌టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 67వ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని సంజన బంగారు పతకం కైవసం చేసుకుంది. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించి డిసెంబరులో ఢిల్లీలో జరిగే పోటీల్లో పాల్గొంటుందని పాఠశాల ప్రధానాచార్యులు విష్ణువర్ధనం, ఫిజికల్ డైరెక్టర్ రేఖా రాణి తెలియజేశారు. పాఠశాలకు వన్నె తెచ్చిన విద్యార్థినిని పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రుల కమిటీ, పూర్వ విద్యార్థులు, క్రీడాభిమానులు, పుర ప్రముఖులు అభినందించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు

## శ్రీనివాస విశేషహోమంకు నేడు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు



తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి: హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా 23వతేదీ నుండి నిరంతరాయంగా అలిపిరిలో జరపతలపెట్టిన శ్రీనివాస దివ్యఅనుగ్రహ విశేష హోమంకోసం అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ హోమంలో పాల్గొనే భక్తులు వెయ్యి రూపాయలు చెల్లించి టిక్కెట్ తీసుకుంటే ఇద్దరికి అనుమతి. నేటి మధ్యాహ్నం 2గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్న టిక్కెట్లను భక్తులు "టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"వెబ్‌సైట్‌లో బుక్‌చేసుకోవాలి.

## రూ.2.5లక్షల విలువ చేసే వెండి ఉరువులు బహూకరణ



శ్రీకాళహస్తి,నవంబర్ 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవుళ్ళకు భక్తుల నుంచి ఇతోధిక విరాళాలు అందిస్తున్నారు. స్వామి అమ్మవార్లకు బంగారు, వెండి ఉరువులు అందిస్తున్న భక్తులు బుధవారం గురువు దక్షిణామూర్తికి వెంకటగిరి వాస్తవ్యులు బాలాజి షాపింగ్ మాల్ అధినేత బాలాజి, బాలకృష్ణ,వెంకటేశ్ కుటుంబస సభ్యులతో కలసి వెండి ఉరువులు అందించారు. వీటి విలువ రూ. 2.5 లక్షలని వివరించారు.దక్షిణామూర్తికి కలసచెంబు,అభిషేకం,గిన్నె, కర్పూర కళ , గంట, తీర్థంశంకులను చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందించారు.శ్రీకాళహస్తిలో తాము షాపింగ్ కాంప్లెక్సు ఏర్పాటు చేసిన తరువాత వ్యాపారం బాగా పుంజుకుందని ఈ దివ్యక్షేత్రంలో వెలసిన స్వయంభువు ఆలయానికి క్షేత్రపాలకుడుగా ఉన్న దక్షిణామూర్తికి వెండి ఉరువులు ఇవ్వాలని మొక్కుకున్నామన్నారు.విరాళం అందించిన వారికి చైర్మెన్ శ్రీనివాసులు సత్కరించి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనంతో పాటు స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను వేదపండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమాల్లో అకౌంటెంట్ యుగంధర్, సుదర్శనం రెడ్డి, అర్చకులు రామకృష్ణశర్మ దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## కోటి దిపోత్సవానికి శ్రీకాళహస్తీశ్వరుని ప్రచార రథం

శ్రీకాళహస్తి,నవంబర్ 15 ప్రభాతవార్త : హైదరాబాదులో నిర్వహించే కార్తీక మాసం కోటి దిపోత్సవానికి శ్రీకాళహస్తీశ్వరుని ప్రచార రథాన్ని పంపనున్నట్లు ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు బుధవారం వివరించారు. ఈ ఉత్సవాలకు స్వామి అమ్మవార్ల రథాన్ని ఈ నెల 14 నుంచి 27 వరకు పంపుటకు ప్రత్యేక అర్చకులను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసినట్లు వివరించారు. ఈ నెల 17న శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు వివరించారు.ఇందుకు ప్రత్యేకంగా అధికారులు, అర్చకులకు విధులు కేటాయించినట్లు తెలిపారు. ఎసి మల్లికార్జున్ ప్రసాద్, రికార్డు అసిస్టెంట్ కె.మునిరాజులు ఉత్సవ మూర్తులకు కావాల్సిన పూజా సామగ్రి ఏర్పాటు చేయుట,రోజూ వారి కార్యక్రమాల డైరీ నిర్వహణ,ఇతర ఏర్పాట్లును పర్యవేక్షించాలి. అర్చకులు డి.చంద్ర మౌళి, కె.విశ్వనాథ్‌శర్మలు స్వామి అమ్మవార్ల పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ క్షేత్ర ప్రాముఖ్యతను ప్రచారం చేయుట నియమించారు.అస్టింట్ కుక్ వి.రాజావైదీశ్వరన్, పరిచారక బి.సతీష్‌మణి శర్మలను నైవేద్యమునకు పూజలకు సామగ్రి దిట్టము మేరకు స్టోర్స్ నుంచి సేకరించుటకు,ప్రచార రథాన్ని నడుపుటకు పి.శ్రీనివాసులు, వాహనాన్ని ప్రతి రోజూ శుభ్రం చేయుటకు క్లీనర్ సి.మునిరాజలను నియమించారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



శ్రీకాళహస్తి, నవంబర్ 15 ప్రభాతవార్త : కార్తీకమాసం సందర్భంగా శివయ్య సన్నిధిలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఏడాది ఏర్పాటు చేయడం ఆనవాయితీ. ఈనేపధ్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు నృత్య ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. వచ్చేనెల 12వ తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. నృత్యప్రదర్శన చేసిన చిన్నారులకు దేవస్థానం తరపున ప్రశంసాపత్రాలుఅందించి అభినందించారు.

## ప్రజాసమస్యలపై ఉమ్మడిపోరాటం

**-అర్హులైన వారిని ఓటరుగా నమోదుచేయిద్దాం-టిడిపి,జనసేన ఆత్మీయసమావేశం**



తిరుపతి,నవంబర్ 15 ప్రభాతవార్త: నాలుగున్న రేళ్ళ వైసిపి ప్రభుత్వ పాల నలో సమస్యలు, అక్రమ కేసులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలిసేలా కార్య క్రమాలు రూపొందించుకుని సమిష్టిగా పనిచేయాలని టిడిపి, జనసేన పార్టీల నేతలు తీర్మానించారు. ఇందుకు ఇరుపార్టీలు ఐక్యంగా ముందుకు వెళ్ళాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రజలకు భరోసా నిస్తూ మంచి ప్రభుత్వ పాలన అందించేందుకు మళ్ళీ టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరాన్ని వివరించాలని ఏకకంఠంతో నిర్ణయించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం ప్రజాక్షేత్రంలో పోరాటం చేయకతప్పదని టిడిపి,జన సేన పార్టీల నేతలు పేర్కొన్నారు. తొలిసారిగా బుధవారం తిరుపతిలోని టిడిపి కార్యాలయంలో ఆత్మీయ సమావేశమయ్యారు. టిడిపి నుండి ఇన్‌ఛార్జిలు సుగుణమ్మ, నరసింహయాదవ్, రాష్ట్ర, జిల్లాస్థాయి కమిటీ నాయకులు పుష్పావతియాదవ్, దంపూరిభాస్కర్, బుల్లెట్‌రమణ, వట్టికుంట చిన్నబాబు, శ్రీధర్‌వర్మ, సురేంద్రకుమార్, ఆర్‌సి మునికృష్ణ, బ్యాంకు శాంతమ్మ, ఊట్లసురేంద్రనాయుడు,డాక్టర్ బాలసుబ్రమణ్యం, ఆర్‌పి శ్రీనివాసులు, కంకణాల రజినీకాంత్‌నాయుడు,ఆనంద్‌గౌడ్, మహేశ్‌యాదవ్, జనసేన పార్టీనుండి డాక్టర్ హరిప్రసాద్, కిరణ్‌రాయల్, రాజారెడ్డి, సింధుజ తదితరులు హాజరయ్యారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌ఎస్‌జెసి... జాతీయ ఉపాధ్యక్షుడుగా అనిల్



తిరుపతి,నవంబర్15 ప్రభాతవార్త: మానవహక్కులు, సామాజిక న్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడుగా వి.అనిల్ నియమితులయ్యారు. బుధవారం ఈ మేరకు నియామక పత్రాన్ని జాతీయ మానవహక్కులు, సామాజిక న్యాయసంఘం రాష్ట్ర చైర్మన్ గౌడపేర చిట్టిబాబు అందజేశారు . సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మెహతాబ్‌రాయ్ ఆశయాల మేరకు పనిచేస్తానని అనిల్ తెలిపారు.

## విద్యాదీవెనకు కొత్త నిబంధనలు -బ్యాంకుల ఎదుట బారులు తీరిన జనం

కోట, నవంబర్ 15 ప్రభాతవార్త : కోట మండలం విద్యానగర్‌లోని ఓ విద్యార్థి ఇడుపులపాయలో ట్రిపుల్ ఐటి చదువుతోంది. ఆ విద్యార్థి తల్లి ఖాతాకు విద్యాదీవెన, వసతి దీవెన డబ్బులు జమ కావాలంటే తప్పనిసరిగా విద్యార్థిని తల్లి జాయింట్ అకౌంట్ బ్యాంకు ఖాతా తెరవాల్సిందే అని ప్రభుత్వం కొత్త నిబంధనలు విధించింది. దీంతో ఎక్కడెక్కడో దూరప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు సొంతూళ్లకు చేరుకున్నారు. బ్యాంకుల వద్దకు వెళ్లి తల్లి బ్యాంకు ఖాతాను ప్రారంభించేందుకు ఎన్నో అవస్థలు పడుతున్నారు. రాష్ట్రప్రభుత్వం గత ఏడాది వరకు విద్యాదీవెన, వసతి దీవెనకు సంబంధించి డబ్బులు నేరుగా తల్లుల ఖాతాలకు జమ చేసేవారు. తాజాగా ఈ నెల 10 నుంచి కొత్త నిబంధనలు తీసుకొచ్చారు. పథకం వర్తించాలంటే తప్పకుండా విద్యార్థిని తల్లితో పాటు విద్యార్థి జాయింట్ అకౌంట్ తెరవాల్సి ఉంటుంది. ఈ నెల 24వ తేదీ వరకు ఆఖరు గడువుగా విధించారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది. దూర ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు హుటాహుటిన వ్యయ ప్రయాసలకోర్చి స్వగ్రామాలకు చేరుకొని వారి తల్లిదండ్రులతో కలిసి బ్యాంకుల వద్దకు వెళుతున్నారు. అక్కడ రోజువారీ కార్యకలాపాలతో పాటు బ్యాంకు ఉద్యోగులు బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు కసురుకుంటున్నారని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కొత్త నిబంధనలు తలనొప్పిపెట్టించాయని పలువురు అంటున్నారు.

## గిరిజనులు అభివృద్ధి చెందాలన్నదే సిఎం జగన్ ఆశయం

**- చిత్తూరు ఎం.పి. రెడ్డెప్ప - ఘనంగా గిరిజన స్వాభిమాన ఉత్సవాలు !!**



కుప్పం(రామకుప్పం), నవంబర్ 15 ప్రభాతవార్త : గిరిజనులు అన్ని విధాలా అభివృద్ధి చెందాలన్నదే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయమని చిత్తూరు ఎం.పి. రెడ్డెప్ప పేర్కొన్నారు. బుధవారం రామకుప్పం ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధ్వర్యంలో జనజాతీయ గౌరవదివస్ (గిరిజన స్వాభిమాన ఉత్సవాలు2023)ను జిల్లా కలెక్టర్ సగిలి షనో మ్హన్ ఆదేశాలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపి మాట్లాడుతూ గిరిజన పోరాట యోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా నవంబర్ 15న జాతీయ గౌరవ దివస్‌ను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈనెల 26వరకు దేశవ్యాప్తంగా ఈ స్వాభిమాన ఉత్సవాలు జరపాలని కేంద్రం ఆదేశాలిచ్చిందన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిలు గిరిజనుల అభివృద్ధికి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కుప్పం నియోజకవర్గంలోని గిరిజన తాండాల్లో పర్యటించి సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకుంటామన్నారు. రామకుప్పం గిరిజన పాఠశాల అభివృద్ధికి నివేదిక పంపితే నిధులు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ గిరిజనుల కోసం పాటుపడి ఆంగ్లేయులపై పోరాటం చేసిన బిర్సా ముండా త్యాగాలు మరువలే మన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఉన్న గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. గిరిజనులు వీటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. జడ్పీచైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రాజకీయంగా గిరిజనులకు అవకాశాలు కల్పించిందన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్నవసతి,విద్యా దీవెన పథకాల్లో గిరిజన విద్యార్థులకు జిల్లాలో 8.16కోట్లు అందించినట్లు తెలిపారు. అంతకుముందు గిరిజన యోధులైన బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాముగంటందొర, మల్లుదొర, తమ్మన్న దొరతో పాటు పలువురి చిత్రపటాలకు పూజలు చేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, కన్వీనర్ బాబురెడ్డి, తహశీల్దార్ మురళి, ఎంపిడిఓ రాధాకృష్ణ, ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పీటిసి నితిన్‌రెడ్డి, సర్పంచులు మురళీకృష్ణ, మోహన్‌నాయక్, చిన్నరాజ్ నాయక్, ప్రిన్సిపాల్ రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతి సైబర్ క్రైమ్ పోలీసుల పనితీరు శభాష్ : ఎస్పీ



తిరుపతి క్రైమ్ ,నవంబర్ 15, ప్రభాతవార్త : తిరుపతి సైబర్ క్రైమ్ పోలీసుల పనితీరు చాల బాగుందని జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి కితాబు ఇచ్చారు. ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడు తూ ఇటివల జరిగిన నేరాల్లో నిందుతులు పట్టుకొవడంలో క్రైమ్ పోలీసులు చాల చాకచాక్యంగా వ్యహరించి అనేక కేసులను చేధించారని వారి సేవలను అభినిందిచాల్సిందేని చెప్పారు. ఇటివల ఒ మహిళ కేవైసీ ఆప్టేడ్ చేసుకొవాలని చెప్పగా ఆమె లింక్ నుంచి 2,12,787 నగదను స్వాహ చేశారని పిర్యాదు ఇవ్వగా వెంనే సైబర్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను గుర్తించివారి నుంచి 1,70,941రూపాలను రికవరి చేసి ఇవడ్డం జరిగిందన్నారు ఇలా అనేక కేసుల్లో సైబర్ పోలీసులు ఏన్నో రికవరిలను చేసి బాధితులకు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలు ఎవరైనా సైబర్ బారి నుంచి పడినట్లుయితే ఎవరు భయపడాల్సిన అవరం లేదన్నారు. వెంటనే బాధితులు సైబర్ పోలీసులను ఆశ్రయించ వచ్చున్నారు. టోల్ ఫ్రి నెంబర్ 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయవచ్చున్నారు.

## రాష్ట్రంలో జగనన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచింది - మంత్రి



పుత్తూరురూరల్, నవంబరు 15 ప్రభాతవార్త: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, ఈ పథకాలపై అధ్యయనం చేయడానికి ఇతర రాష్ట్రాల వారు వస్తున్నారని మంత్రి రోజా అన్నారు. పుత్తూరురూరల్ మండలం నేసనూరు సచివాలయ పరిధిలో వడ్డిండ్లు, గట్టు, నేసనూరు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.గ్రామ ప్రజలు నాయకులు మంత్రి రోజాకు పూల వర్షం, గజమాలతో ఘన స్వాగతం పలికి ఇంటింటా మంగళ హారతులతో అవ్వ, తాతలు, అక్కా చెల్లెలు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అందిస్తున్నసంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలోని హామీలను 99 శాతం నెరవేర్చినట్లు తెలిపారు. జగనన్నను సీఎంగా, నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, ఎంపీపీ మునివేలు, వైస్‌చైర్మన్‌లు జయప్రకాష్, శంకర్, పుత్తూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వి.ఎం.మహీన్, నేసనూరు సర్పంచ్ గోవిందస్వామిరెడ్డి, మురళి, కో-ఆప్షన్ సభ్యుడు రామ బత్తయ్య, ఏపీఎం సుబ్బారెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి,రాజా సుబ్రహ్మణ్యం, వాసుదేవరెడ్డి, దిలీప్, బాలాజీ, షణ్ముగం, థియేటర్ మురళి, ఎం.మనోహర్, మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **INDHIRA** W/o Borra Venkata subbaiah (old Name) R/o at 13-5-531/3A, Tata nagar, Tirupati, Tirupati Dist-517 501. I have Changed my name is **BORRA INDIRAMMA** W/o Borra Venkatasubbaiah